సూర్యాపేటలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత బాలమల్లు

దొంగ తప్పించుకోవద్దనే సుప్రీంకు వెళ్లా

ఓటుకు నోటు కేసుపై ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి వెల్లడి

సూర్యాపేట, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ): ఓటుకు నోటు కేసు విషయంలో రేవంత్ రెడ్డి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడని, అందుకే ఈ కేసును మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని తాను సుప్రీం కోర్టును ఆశ్రయించినట్టు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన సూర్యాపేటలో మీడియాతో మాట్లాడారు. గతంలో విచారణ కొనసాగకుండా అనేక రకాల పిటిషన్లు వేసి ఆపే ప్రయత్నం చేశాడని, ఈయన అధికారంలోకి రాగానే తొందరపడి దొంగతనం నుంచి బయటకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాడనే అనుమానం కలుగుతున్నదని అన్నారు. నేరస్థుడు.. నిందితుడే అధికారంలో ఉన్నందున కేసు సజావుగా సాగదనే విషయం అందరికీ తెలుసని పేర్కొన్నారు. అందుకే పక్క రాష్ట్రానికి ఇవ్వాలని పిటిషన్ వేస్తే దాన్ని సుప్రీం కోర్టు పరిగణనలోకి తీసుకున్నట్టు చెప్పారు. ఇది కొత్తేమీ కాదని, గతంలో తమిళనాడులో జయలలిత ప్రతిపక్షంలో ఉండి కేసుల పాలు కాగా, అధికారంలోకి వచ్చిన తరువాత సుప్రీంలో పిటిషన్లు వేస్తే కర్ణాటకకు మార్చడం, నేరం నిరూపణై శిక్ష కూడా పడటం తెలిసిందేనని ఆయన పేర్కొన్నారు. ఇక్కడా రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి హోంశాఖను తన ఆధీనంలోనే ఉంచుకోవడంతో ఏసీబీ, ప్రాసిక్యూషన్‌ను నియంత్రించే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. అందుకే ఈ కేసుపై రేవంత్‌రెడ్డి ప్రభావం ఉండకుండా మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే తన వాదన పరిగణనలోకి తీసుకుందని తెలిపారు. కేవలం విచారణ సజావుగా సాగాలనేదే తన ఉద్దేశమని ఆయన చెప్పారు.

మోసపూరిత బడ్జెట్..

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శించారు. ఇంత మోసపూరిత బడ్జెట్‌ను చరిత్రలో చూడలేదని అన్నారు. అధికారంలోకి రాగానే లంకె బిందెలు ఉన్నాయనుకున్నామన్న ముఖ్యమంత్రి రేవంత్.. మహిళలకు ఉచిత ప్రయాణం అంటూ దారుణమైన మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ గెలుపును భుజాలపై వేసుకొని ఇంటింటికీ తిరిగిన నిరుద్యోగ యువత ప్రస్థావన బడ్జెట్‌లో లేదని, ఇంతకు మించిన ద్రోహం మరొకటి ఉండదని విమర్శించారు. మహిళలకు నెలకు రూ. 2,500 అన్నారు, ఆటో కార్మికులను జూనియర్ ఆర్టిస్టులని ఆటోలను తగులపెట్టుకుని డ్రామాలు చేస్తున్నారని హేళన చేసి మాట్లాడారని దుయ్యబట్టారు. ఆటో డ్రైవర్ల జీవన భృతికి సంబంధించి బడ్జెట్‌లో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ప్రతి విద్యార్థికి 5 లక్షల రూపాయలు చదువుకునేందుకు అన్నారు. 5 రూపాయలు కూడా పెట్టకుండా మోసం చేశారని విమర్శించారు. హామీల అమలుపై కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నిలదీయాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ భవన్‌లో శనివారం నిర్వహించిన జీహెచ్ఎంసీ కార్పొరేటర్ల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, పార్టీ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్ తదితరులు

13నుంచి ప్రజాఉద్యమం

జలహక్కులను కాపాడేందుకు పెద్దఎత్తున తరలండి • నల్లగొండ సభను విజయవంతం చేయండి:కేటీఆర్

- చేతకానితనంవల్లే కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు
- రాష్ట్ర ప్రయోజనాలు కేంద్రానికి తాకట్టు
- కాళేశ్వరంపై కాంగ్రెస్‌కు అవగాహన లేదు
- మేడిపండులా రాష్ట్ర ఓటాన్ అకౌంట్ బడ్జెట్
- గ్యారెంటీలకు 1.25 లక్షల కోట్లు కావాలి
- బడ్జెట్‌లో ప్రభుత్వం ఇచ్చింది 53 వేల కోట్లే
- హామీలను నేరవేర్చకుంటే ఉద్యమమే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్/ హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ): తెలంగాణ జల హక్కులను కృష్ణా బోర్డుకు అప్పగించడాన్ని నిరసిస్తూ 13న నల్లగొండలో పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తున్నామని, హైదరాబాద్‌లో ప్రతి నియోజకవర్గం నుంచి ప్రజలు భారీగా తరలిరావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ భవన్‌లో జీహెచ్ఎంసీ కార్పొరేటర్ల సమావేశంలో, సికింద్రాబాద్‌లో సనత్‌నగర్ నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ విజయోత్సవ సభలో కేటీఆర్ మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీగా మొదటి ప్రజా ఉద్యమం ఇదేనని, ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో మన హక్కులను కాపాడుకున్నామని, కేవలం రెండు నెలల వ్యవధిలోనే చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్‌రెడ్డి నిర్వాకంతో కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించారని మండిపడ్డారు. తెలంగాణ ప్రయోజనాలను సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రప్రభుత్వానికి తాకట్టు పెట్టారని కేటీఆర్ విమర్శించారు. సీఎంకు క్రిమినల్ ఆలోచనలు తప్ప ఇంకొకటి లేవని మండిపడ్డారు. 13న నల్లగొండలో నిర్వహించే సభకు కృష్ణా బేసిన్‌లో ఉండే జిల్లాల ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

కాళేశ్వరంపై కాంగ్రెస్‌కు అవగాహన శూన్యం

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీకి అవగాహన లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కట్టిందే తామని, మళ్లీ తాము వెళ్లి చూడాల్సిన పనిలేదని, ఆ ప్రాజెక్టుపై అవగాహన పెంచుకోవాల్సింది కాంగ్రెస్‌వాళ్లేనని చురకలంటించారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అయిన కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనం గురించి తెలుసుకోవాలనుకుంటే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు వెళ్లి నేర్చుకోవచ్చని సూచించారు. కాళేశ్వరం నీటితో పండించిన పంటల వల్లే నేడు తెలంగాణ దేశానికే అన్నపూర్ణగా మారిందని చెప్పారు. మేడిగడ్డ వద్ద జరిగిన చిన్న తప్పును పట్టుకొని మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు విఫలమైందనే కుటిల ప్రయత్నం చేస్తే అది సూర్యుడి మీద ఉమ్మేసినట్టే అని అన్నారు. రాజకీయ దురుద్దేశంతో కాళేశ్వరం ప్రాజెక్టును భ్రష్టు పట్టించాలని చూస్తే అది కాంగ్రెస్ అమాయకత్వమేనని ఎద్దేవా చేశారు. ఎక్కడైనా తప్పు జరిగితే బయటపెట్టాలని, ఏ విచారణకైనా తాము సిద్ధమని స్పష్టంచేశారు.

మేడిపండులా బడ్జెట్

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశజనకంగా, ఓ మేడిపండు లాగా ఉన్నదని కేటీఆర్ విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలుకు రూ.1.25 లక్షల కోట్లు అవసరం కాగా, బడ్జెట్‌లో కేవలం రూ.53 వేల కోట్లు కేటాయించారని విమర్శించారు. మహాలక్ష్మి పథకానికే ఏటా రూ.53 వేల కోట్లు కావాలని, రైతు రుణమాఫీకి రూ.39 వేల కోట్లు, రైతు భరోసాకు రూ.24 వేల కోట్లు కలిపితే రూ.1.25 లక్షల కోట్లు దాటిపోతుందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఆశించేది చిల్లర మాటలు, డ్రామాలు కాదని.. ఇచ్చిన 420 హామీలు ఎప్పుడు నేరవేర్చుతారో చెప్పాలని డిమాండ్ చేశారు. శిశుపాలుడు కూడా 100 తప్పులు చేసే దాకా కృష్ణుడు ఊరుకున్నాడని, మనం కూడా వంద రోజుల్లో వారు ఇచ్చిన హామీలు నేరవేర్చకపోతే ప్రజా ఉద్యమాన్ని నిర్మిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. టీఎస్ తీసేసి టీజీ పెట్టడం, తెలంగాణ రాజముద్రలో కాకతీయ కళాతోరణం, చార్మినార్ తీసేయటం వంటి చిల్లర పనులు మాని ప్రజలు ఆశించే పనులు చేయాలని సూచించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామనడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు. ప్రతి కరెంటు మీటర్‌కు 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్తు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమావేశాల్లో మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావుగౌడ్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, కాలేరు వెంకటేశ్, బండారు లక్ష్మారెడ్డి, కేపీ వివేకానంద్, అరికపూడి గాంధీ, దానం నాగేందర్, ముఠా గోపాల్, పాడి కౌశిక్‌రెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

యూపీఎఫ్ మహాధర్నా వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ): ఈనెల 12న భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా వాయిదా పడింది. బీసీ హక్కుల సాధనతోపాటు అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ప్రతిష్ఠించాలన్న డిమాండ్లతో చేపట్టాలనుకున్న ధర్నాను అసెంబ్లీ సమావేశాల దృష్ట్యా వాయిదా వేసినట్టు యునైటెడ్ పూలే ఫ్రంట్ తెలిపింది. త్వరలో మరో తేదీని ప్రకటిస్తామని, భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని యూపీఎఫ్ నాయకులు తెలిపారు.

నేడు సీఎల్పీ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి10 (నమస్తే తెలంగాణ): పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం సాయం త్రం అసెంబ్లీలో సీఎల్పీ సమావేశం జరగనుంది. 12న ఇరిగేషన్‌పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయనున్న నేపథ్యంలో చర్చలో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేయనున్నారు. పార్లమెంటు స్థానాలకు అభ్యర్థుల ఎంపికపైనా చర్చించనున్నట్టు సమాచారం.

తిరుమల హుండీ ఆదాయం 4.31 కోట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ): తిరుమల శ్రీవారి హుండీకి భారీ ఆదాయం సమకూరింది. శుక్రవారం ఒక్కరోజే హుండీ కానుకల ద్వారా రూ.4.31 కోట్లు వచ్చాయి. స్వామివారిని 62,593 మంది భక్తులు దర్శించుకోగా, 18,517 మంది భక్తులు తలనీలాలను సమర్పించుకున్నారు. మరోవైపు తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతున్నది. సర్వదర్శనం కోసం భక్తులు దాదాపు 8 గంటల సమయం వేచి చూడాల్సి వస్తున్నది. తమిళ హీరో జయం రవి శనివారం కుటుంబసభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు.

చలి వణుకు

	కనిష్ఠం	గరిష్ఠం
ఆదిలాబాద్	16.5°c	31.8°c
రంగారెడ్డి	17.5°c	38.7°c
ఖమ్మం	19.0°c	33.0°c
మెదక్	19.5°c	36.1°c
నల్లగొండ	21.0°c	33.5°c
నిజామాబాద్	21.3°c	33.6°c
హైదరాబాద్	21.4°c	32.3°c
మహబూబ్‌నగర్	22.0°c	38.5°c
వరంగల్	22.0°c	31.0°c
కరీంనగర్	23.0°c	33.0°c

కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును
మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439
రెడ్డి స్పెషల్

వధువు కావలెను

★రెడ్డి:29 Yrs, 5'11", MS, Sr. SWE USA, 300K P/A, H1B, 20 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★రెడ్డి:28 Yrs, 5'10", B.Tech, Bits Pilani, SWE, Bangalore, 22 L P/A గల Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★రెడ్డి:30 Yrs, 6'1", B.Tech, Sr. Software, Hyd, 25 L P/A, 15 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★రెడ్డి:30 Yrs, 5'9", CA, CMA, Financial Manager, 22 L P/A, 18 Cr, ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★రెడ్డి:29 Yrs, 5'8", MBBS, MD, Doctor గల Well Settled వరుడికి తగిన MD Doctor వధువు కావలెను. 9248064777

★రెడ్డి:31 Yrs, 5'10", MS, Australia, Team Leader, 50 L P/A, 20 Cr. ప్రాపర్టీ గల వరుడికి India/ Australia వధువు కావలెను. 9246960888

★రెడ్డి:29 Yrs, 5'11", B.Tech, MBA- IIM, SWE,15 Lakhs P/A, 40 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★రెడ్డి:32 Yrs, 6 Ft, B.Tech, (Bits Pilani) MS, USA, SWE, 400 K PA, 10 Cr. I-140 గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★రెడ్డి:28 Yrs, 5'9", CA, Charted Accountant,1.50 L PA గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★రెడ్డి (Second Match): 34 Yrs, 5'11".M.Tech, SWE, Hyd, 16L P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

వరుడు కావలెను

★రెడ్డి:27 Yrs, 5'7", MS, SWE 170K, H1B, 30 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★రెడ్డి:31 Yrs, 5'5", MS, USA, SWE, 110K, H1B, 10 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★రెడ్డి:28 Yrs, 5'5", MS, UK, SWE, 100K గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★రెడ్డి:28 Yrs, 5'4", B.Tech, MS, Europe వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★రెడ్డి:27 Yrs, 5'6", B.Tech, SWE, 13 Lakhs P/A, 10 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

★రెడ్డి:26 Yrs, 5'5", M.Tech, (IIT), SWE, 8 Lakhs P/A, 10 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★రెడ్డి:28 Yrs, 5'3", B.E, MBA, (IIM), SWE, 25 Lakhs P/A వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★రెడ్డి:24 Yrs, 5'4", B.Tech, 6 Cr. ప్రాపర్టీ గల వధువుకు India/ US తగిన వరుడు కావలెను. 9701960229

★రెడ్డి-(IInd Match): 33 Yrs, 5'6", B.Tech, MBA, SWE, 70,000/- P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777

★రెడ్డి-(IInd Match): 29 Yrs, 5'3", MS, USA, SWE, H1B, 115K, H1B గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

కళ్యాణ వేదికలు

★ T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D.Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273

★మైత్రి రెడ్డి Matrimoney: Only for Reddy's. Local/Abroad/ Doctors/ Engineers/ Business Matches చూడబడును. Fast Settlement. Hyd. L.B.Nagar. 8897213126/8019468462

4 లైన్ల ప్రకటనకు 500/- (+GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857

ఉత్సాహంగా చలో నల్లగొండ భేటీలు

- భారీగా తరలివచ్చేందుకు ఏర్పాట్లు
- ఆయా చోట్ల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

ఆలేరులో 'చలో నల్లగొండ' పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బిక్షమయ్యగౌడ్ తదితరులు

సూర్యాపేట, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ)/వరంగల్ (నమస్తే తెలంగాణ ప్రతినిధి): : బీఆర్ఎస్ పార్టీ ఈ నెల 13న నల్లగొండలో తలపెట్టిన 'చలో నల్లగొండ' సభ విజయవంతం కోసం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సన్నాహాక సమావేశాలు ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని నిరసిస్తూ ఆయకట్టు రైతులు, ప్రజలు పెద్దసంఖ్యలో తరలిరావాలని నాయకులు పిలుపునిస్తున్నారు. శనివారం నల్లగొండ జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ కోసం కొట్లాడింది నీళ్లు.. నిధులు.. నియామకాల కోసమనేనని, కృష్ణా నీటిలో మన వాటా తేల్చకుండా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం తెలంగాణ హక్కులను కోల్పోవడమేనని మండిపడ్డారు. కృష్ణా నీటిపై కేంద్రానికి అన్ని హక్కులు పోతే, ఆఖరికి మంచినీటికి కూడా సొంతంగా వాడుకునే పరిస్థితి ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. అనుభవం లేని ముఖ్యమంత్రి, మంత్రులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఆలేరులో జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చేవరకు ఉద్యమిస్తామని స్పష్టంచేశారు. కోదాడలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, హుజూర్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, చంటి కాంత్రి కిరణ్ 'చలో నల్లగొండ' సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. దేవరకొండలో బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, సభ ఇన్‌చార్జి పన్యాల భూపతిరెడ్డి, బీబీనగర్‌లో భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి జీవీ రామకృష్ణారావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, నాగార్జునసాగర్‌లో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, జాజుల పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఉమ్మడి వరంగల్ నుంచి 20 వేల మంది: ఎర్రబెల్లి

సాగునీటి రంగంలో తెలంగాణకు అన్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా నల్లగొండలో బీఆర్ఎస్ నిర్వహిస్తున్న బహిరంగసభకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 20 వేల మంది వరకు జనాలు వెళ్లనున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. పాలకుర్తి, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల నుంచి నాలుగు వేల మంది చొప్పున.. మిగిలిన నియోజకవర్గాల నుంచి వెయ్యి మందికి తగ్గకుండా రైతులు, ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు, ముఖ్యనేతలు నల్లగొండ సభకు హాజరవుతారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి భారీ సంఖ్యలో నల్లగొండ సభకు తరలి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

శనివారం ఆటో షోను ప్రారంభిస్తున్న నిజామాబాద్ జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, నగర మేయర్ నీతూకిరణ్, నమస్తే తెలంగాణ ప్రకటనల విభాగం జనరల్ మేనేజర్ ఎన్. సురేందర్‌రావు, ఆటో షోలో స్టాళ్ల వద్ద సందర్శకుల సందడి

ఇందూరులో 'నమస్తే' ఆటోషో

- అబ్బురపరిచిన అధునాతన వాహనాలు
- తొలి రోజే భారీగా పోటెత్తిన సందర్శకులు

ఖిలీల్‌వాడి/ కంఠేశ్వర్, ఫిబ్రవరి 10: వాహన ప్రేమికుల కోసం నిజామాబాద్‌లోని పాత కలెక్టరేట్ మైదానంలో ఆటోషో ఏర్పాటైంది. 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' పత్రికల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను జడ్పీ దాదన్నగారి విఠల్‌రావు, నిజామాబాద్ మేయర్ నీతూ కిరణ్, సీనియర్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ యశ్వంత్ కుమార్, ఎంవీఐ కిరణ్, 'నమస్తే తెలంగాణ' ప్రకటనల విభాగం జనరల్ మేనేజర్ ఎన్ సురేందర్‌రావు శనివారం ప్రారంభించారు. మెర్సిడెస్ బెంజ్, ఆడీ, వోల్వో లాంటి అంతర్జాతీయ కంపెనీలతోపాటు పలు దేశీయ ఆటోమొబైల్ కంపెనీలు, బ్యాంకర్లు ఈ ప్రదర్శనలో తమ స్టాళ్లను ఏర్పాటు చేశాయి. సామాన్యుల నుంచి కోటీశ్వరుల వరకు అందరినీ ఆకట్టుకునేలా ఈ ఆటోషోలో వివిధ రకాల అత్యాధునిక వాహనాలు కొలువుదీరాయి. ఎలక్ట్రిక్ వాహనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీంతో తొలి రోజే ఈ ప్రదర్శన కిటకిటలాడింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన సందర్శకులు ఆయా స్టాళ్ల వద్దకు వెళ్లి వాహనాల వివరాలు, వాటి కొనుగోలుకు బ్యాంకర్లు కల్పిస్తున్న రుణ సదుపాయాల గురించి తెలుసుకున్నారు. కొందరు సందర్శకులు అక్కడికక్కడే వాహనాలను బుక్ చేసుకున్నారు.

కియా బంపర్ ఆఫర్

గతేడాది నిజామాబాద్‌లో కియా కంపెనీ డీలర్‌షిప్‌ను పొందిన సన్‌రైజ్ కియా యాజమాన్యం ఈ ఆటోషోలో బంపర్ ఆఫర్‌ను ప్రకటించింది. కియా 'సెల్టోస్' మాడల్‌ను బుక్ చేసుకున్నవారిని ఉచితంగా విదేశీ ట్రిప్‌కు పంపుతామని, దంపతులిద్దరికీ ఈ అవకాశం కల్పిస్తామని సన్‌రైజ్ కియా మేనేజింగ్ డైరెక్టర్ రవికిరణ్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ శంకర్ హెంబ్రమ్, 'నమస్తే తెలంగాణ' యూనిట్ మేనేజర్ గడ్డి ధర్మరాజు, ఎడిషన్ ఇన్‌చార్జి లక్మా రమేశ్, బ్యూరో చీఫ్ జూపల్లి రమేశ్, యాడ్స్ మేనేజర్ శ్రీకాంత్, ఏజీఎం రాజిరెడ్డి, సర్క్యులేషన్ ఏసీఎం సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోసారి

నిజామాబాద్‌లో మేము గతంలో రెండుసార్లు నిర్వహించిన వాహన ప్రదర్శనలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించడంతో ఇప్పుడు ముచ్చటగా మూడోసారి ఆటోషోను ఏర్పాటు చేశాం. ఇక్కడి ప్రజల అభిరుచులకు తగ్గట్టుగా ప్రీమియం బ్రాండ్ల కార్లతోపాటు అనేక కంపెనీల వాహనాలను ఒకే వేదికపైకి తీసుకొచ్చాం. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం.

- ఎన్ సురేందర్‌రావు, నమస్తే తెలంగాణ ప్రకటనల విభాగం జనరల్ మేనేజర్

నిపుణ

విద్య, ఉద్యోగ సమాచారం

బామర్ లారీలో...

ప్రభుత్వ సంస్థ బామర్ లారీ అండ్ కంపెనీ లిమిటెడ్‌లో రెగ్యులర్/ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 21
- పోస్టులు: డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, మేనేజర్, జూనియర్ ఆఫీసర్, ఆఫీసర్
- విభాగాలు: ప్రొడక్షన్, బ్రాండ్, స్టోర్స్, క్వాలిటీ అస్యూరెన్స్, మార్కెటింగ్, సేల్స్, ఫారెక్స్, ట్రావెల్ తదితరాలు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: మార్చి 1
- వెబ్‌సైట్: http://www.balmerlawrie.com

కొచ్చిన్ షిప్‌యార్డ్‌లో...

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 3
- పోస్టులు: ఏఈ, అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, అకౌంటెంట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 5
- వెబ్‌సైట్: www.cochinshipyard.in

ఈఐఎల్‌లో...

ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్ (ఈఐఎల్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 5
- పోస్టులు: జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్, ఆఫీసర్ (రాజభాష)
- అర్హతలు, ఎంపిక వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 21
- వెబ్‌సైట్: http://www.engineersindia.com

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- ఫిజిక్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, కరెంట్ అఫైర్స్ (గ్రూప్స్) కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.